నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 14 ఏప్రిల్ 2024 పేజీలు 16



## టిడిపిలో కోట్ల వర్గీయుల
# అలకపాన్పు

- అసంతృప్తి నేతల చుట్టూ పరిశీలకుల చక్కర్లు
- తమ నేతకు దక్కని గౌరవంపై కోట్ల వర్గీయుల అసంతృప్తి
- అసంతృప్తి నేతలకు వైసిపి గాలం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:**
నామినేషన్ల సమయం ముంచుకొస్తున్నా కోడుమూరు నియోజకవర్గంలో కోట్ల వర్గీయులు అలక పాన్పు వీడడం లేదు. పార్టీ అధిష్టానం తమ నేతకు జిల్లాలో సముచిత స్థానం కల్పించడం లేదని, అదేవిధంగా కోడుమూరు అభ్యర్థి ఎంపిక విషయంలో నియోజకవర్గంలోని


జయంతికి సిద్ధంగా ఉన్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం నంద్యాలలో ప్రారంభానికి నోచుకోవడం లేదు. నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం సర్కిల్‌లో డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొన్ని ఏళ్ళ క్రితం ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది ఆయన జయంతిని దళిత, ప్రజా సంఘాలు వేడుకగా నిర్వహిస్తారు. కులమతాలకు అతీతంగా ఆయనను ప్రతి ఒక్కరు గౌరవిస్తారు. ఆయన రచించిన రాజ్యాంగంలో ప్రతి ఒక్క వర్గానికి హక్కులను కల్పించారు. ఆ మహానేతను ప్రతి ఒక్కరు పూజిస్తారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని బొమ్మలసత్రం ప్రాంతంలో టి ఆకారంలో ఫ్లైఓవర్ నిర్మాణం జరిగిపోయింది. అంబేద్కర్ విగ్రహం ఫ్లైఓవర్ క్రింది భాగంలో ఉండిపోయింది. బొమ్మలసత్రం సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణంతో పూర్తిగా కనుమరుగు అయింది. నంద్యాల మున్సిపల్ అధికారులు ప్రజా సంఘాల అభ్యర్థన మేరకు అంబేద్కర్ కాంస్య విగ్రహా న్ని మిగతా 2లో

## మన్నించు...
# రాజ్యాంగ నిర్మాత

- నాలుగేళ్లుగా ప్రారంభానికి నోచుకోని అంబేద్కర్ కాంస్య విగ్రహం
- నేడే అంబేద్కర్ జయంతి
- అప్పటి కలెక్టర్ ఆదేశాలకు నిండా మూడేళ్లు
- దళిత సంఘాలతో ఫలితం ఇవ్వని చర్చలు


ప్రారంభానికి నోచుకోని డా. బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం


ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపిఓ రాజునాయక్ (ఫైల్‌ఫోటో)

## ఉపాధి పనులలో
# నీడ జాడేది...

- మండుటెండల్లో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు
- కూలీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికార యంత్రాంగం
- ఎండలకు కూలీలకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు..?

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :**
వేసవికాలం అంటేనే ఎండల తీవ్రత అధికంగానే ఉంటాయి. ఎండాకాలం ఏవైనా పనులు చేయాలంటే భానుడి భగభగలను తట్టుకొని పనులు చేసుకోవాలంటే సలసల కాగే వేడి కుంపట్లో దూకినట్లే అనిపిస్తుంది. అలాంటి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పనులు చేసే కూలీల పరిస్థితి అలాగే ఉంది. ఎండాకాలంలో ఉపాధి పనులు చేసే ప్రాంతాలలో కూలీలకు నీడను ఏర్పాటు చేసి, వారికి అందుబాటులో నీళ్ళను, ఇతర భద్రత ఏర్పాట్లను చేయాల్సి ఉంటుంది. అలాగే ఎండలో పనిచేస్తున్న సయమంలో ఒక్కోసారి కూలీలు వడదెబ్బకు గురికావాల్సి వస్తుంది. అలాంటి సమయంలో కూలీలకు అందుబాటులో మెడికల్ కిట్లు ఉండాల్సి వస్తుంది. అయితే కూలీలు పనులు చేస్తున్న ప్రాంతంలో మాత్రం ప్రస్తుత ఎండాకాలంలో మిగతా 2లో

## ఆలూరులో స్పీడ్ పెంచిన
# ఫ్యాన్ గాలి...

- అగ్నికి వాయువు తోడైనట్లు విరుపాక్షికి వైకుంఠం తోడు
- అవకాశం ఇస్తే అభివృద్ధి వైపు ఆలూరు పరుగులు
- జగనన్నను సీఎంగా చేయడానికి శాయశక్తులా కృషి


జగనన్నను కలిసివస్తున్న వైసిపిఅభ్యర్థి విరుపాక్షి, వైకుంఠంలు,(ఫైల్)

**ఆలూరు. మేజర్‌న్యూస్ :**
రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో భాగంగా కర్నూలు జిల్లాలోని ఆలూరు నియోజకవర్గంలో ఫ్యాన్‌గాలి స్పీడ్ పెంచింది. అందులో భాగంగా ఆలూరు నియోజకవర్గంలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు ఫ్యాన్ గాలివైపు చేరడంతో వైసిపి పార్టీకి అధికబలం చేకూరింది. నియోజకవర్గంలో టిడిపి టికెట్ ఆశించినర వైకుంఠం మల్లికార్జున, మాజీ ఎంఎల్‌సి మసాల పద్మజ, మాజీ జడ్పిటిసిలు గుర్రం దేవేంద్రప్ప, రేగులరమణ, మాజీ ఎంపిపి భీమప్ప, సిద్ధప్పలతో పాటు డాక్టర్ శైలేంద్రలు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. దీంతో ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి, హొలగుంద మండలాలల్లో వైసిపి పార్టీకి గ్రాఫ్ పెరిగింది. అగ్నికి వాయువు తోడైనట్లు వైసిపి ఇంచార్జి బుసినే విరుపాక్షికి వైకుంఠం మల్లికార్జున తోడవడంతో ఆలూరులో ఒక్కసారిగా టిడిపి శ్రేణులు నిరాశకు లోనయ్యారు. గత 18 మిగతా 2లో

శ్రీశైలం టోల్గెట్ వద్ద
**హై టెన్షన్ వాతావరణం** 8లో

భారీ బందోబస్తు మధ్య అక్రమ కట్టడాలు
**కూల్చివేత** 8లో

## చేసింది కోడి గుడ్డంత..
# చెప్పుకునేది కొండారెడ్డి బురుజంత
## : టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:**
ఈ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో చేసింది కోడిగుడ్డంత అయితే.. చెప్పుకునేది కొండారెడ్డి బురుజు అంతా అని కర్నూలు నియోకజవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ఎద్దేవా చేశారు. నగరంలోని 14వవార్డు బుధవారపేటలో శనివారం టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి తన ఆరు గ్యారంటీల కరపత్రాలను అందించారు. గ్యారంటీలను వివరించి ఒక్క అవకాశం చ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ వైసీపీ పాలనలో అభివృద్ధి జరగలేదన్నారు. సంక్షేమ మిగతా 2లో


ప్రజలతో మాట్లాడుతున్న టీజీ భరత్

## బిఎస్ఎఫ్, పోలీసులు సంయుక్తంగా పట్టణంలో కవాతు

**కవాతులో పాల్గొన్న ఎస్పీ రఘువీరా రెడ్డి,డి.ఎస్.పి లు షర్ఫుద్దీన్ ,రఘువీరాలు**



**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలోశనివారం సాయంత్రం బిఎస్ఎఫ్ దళాలు ఆళ్లగడ్డ తాలూకాలోని పోలీసులు సంయుక్తంగా కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఓటరు తన ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కవాతు కార్యక్రమంలో సిఐలు రమేష్ బాబు హనుమంతు నాయక్ ,చంద్రబాబు, ఎస్సైలు వెంకట్ రెడ్డి, షేక్ నగీన ,నరసింహులు రమణయ్య, నిరంజన్ రెడ్డి,ఏఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

## కంగాటి శ్రీదేవమ్మను గెలిపించుకుంటాం

**వైసిపిలో చేరిన గుంటుపల్లి టిడిపి నాయకులు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రెండవసారి కంగాటి శ్రీదేవమ్మను గెలిపించుకుంటామని గుంటుపల్లె నాయకులు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తనయుడు కంగాటి రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని గుంటుపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వైకాపా కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో గోగుల నడిపి సుంకన్న, మాల మద్దయ్య, రమణారెడ్డి, జరిపింటి వెంకటేశం, రామకృష్ణ, నాగేంద్ర తదితరులు వైకాపాలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ కంగాటి శ్రీదేవమ్మ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.



వైకాపాలో చేరిన గుంటుపల్లె టిడిపి నాయకులు

## రత్నపల్లిలో దాయాదుల మధ్య ఘర్షణ

**- పదిమందికి తీవ్ర రక్త గాయాలు -30 మంది పై కేసు నమోదు**





**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రత్నపల్లి గ్రామంలోని దళితకాలనీలో ట్రాక్టర్ అడ్డు ఉందన్న విషయంలో దాయాదుల మధ్యన శుక్రవారంఘర్షణ చోటు చేసుకుంది. ఇరువురు పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఒకరిపై ఒకరు కంప్లైంట్ చేసుకున్నట్లు సమాచారం. శనివారం ఉదయం ఇరు వర్గాల వారు కట్టెలతో ఒకరిని ఒకరు కొట్టుకున్నట్లు బాధితులు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. ఇందులో దాదాపు పదిమందికి పైగా గాయపడి నట్లు సమాచారం. ఈ క్షతగాత్రులను వైద్యం కోసం వెల్దుర్తి ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స చేయించుకొని ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఇందులో సుధాకర్ వర్గం 13 మంది పైన కేసు నమోదు, లక్ష్మీదేవి వర్గం18 మంది పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై, పి. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## స్మశాన వాటికలో మృతదేహం వెలికితీత

**- అడిషనల్ ఎస్పీ సమక్షంలో రిపోస్టుమార్టం- మృతదేహం ప్రశాంత్‌దే అని నిర్ధారణ**

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో ఈ నెల ఒకటవ తేదీన ఏకే ట్రేడర్స్‌లో సజీవ దహనమైన వ్యక్తి ఫిలిం చెందిన ప్రశాంత్ దేనిని నిర్ధారణ అయింది. శనివారం అడిషనల్ ఎస్పీ చంద్రబాబు డిఎస్పి శ్రీనివాసరావు సిఐ నాగ భూషణ్ ఎస్సై అశోక్ ఇన్చార్జి తహసిల్దార్ పటాన్ బాబుల సమక్షంలో ముస్లిం స్మశాన వాటికలో మృతదేహాన్ని వెలికి తీశారు. వైద్యులు అరుణ్ కుమార్‌చే పోస్టుమార్టం చేయించారు. వివరాలకు వెళ్తే ఈనెల4వ తేదీన తనభర్త ప్రశాంత్ అదృశ్యమయ్యారని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యా దుతో దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు సజీవ దహనమైన వ్యక్తి ఫరూక్ బాషా కాదని ప్రశాంత్ దేనిని నిర్ధారణకు చేశారు. ముస్లిమ్స్ స్మశాన వాటికలో మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్‌మార్టంచేయించారు. బంధువులకు మృతదేహాన్ని చూయించివారికి అప్పగించారు. పూర్తివివరాలు త్వరలోవెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.



## పల్లోల్లికి మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు



శేఖర్ బాబు (ఫైల్ ఫోటో)

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్లకు చెందిన కవి రచయిత రేడియో, డ్రామా ఆర్టిస్ట్ అయిన పల్లోల్లి శేఖర్‌బాబుకు మహాత్మా జ్యోతిరావు పూలే లైఫ్ టైమ్ అచ్చువ్‌మెంట్ అవార్డు లభించింది. వై.ఎస్.ఆర్ జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మెన్ అడ్వకేట్ డాక్టర్ కె. చక్రవర్తి ఈ అవార్డును ప్రకటించారు. సమాజ సేవ సామాజిక చైతన్యం అభ్యుదయ కవిత్వంలో రచనలు చేస్తూ ఉన్న పల్లోల్లి శేఖర్ బాబుకు మహాత్మా జ్యోతిరావుపూలే స్ఫూర్తి కలిగి సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండటంతో ఈ అవార్డును ఇచ్చామని డాక్టర్ చక్రవర్తి తెలిపారు. సామాజిక బాధ్యతమరింత పెరిగిందని సామాజిక చైతన్య అభ్యుదయ కవిత్వం మరింతగా రచించడానికి ఈ అవార్డు ప్రోత్సాహం ఇస్తుందని అవార్డు గ్రహిత శేఖర్ బాబు తెలిపారు.

## భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో వైకాపాను వీడి తెదేపాలో చేరిక

**వైఎస్సార్సీపీ నుండి టీడీపీలోకి 20కుటుంబాలు చేరికలు**



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో విద్యానగర్ వీధికి చెందిన పలువురు శనివారం తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉయ్యాలవాడ మండలం ఆర్. జంబులదిన్నె గ్రామానికి చెందిన చిట్టెపు శంకర్ రెడ్డి,ఆవుల నాగార్జున రెడ్డి, చిట్టెపు విజయభాస్కర్ రెడ్డి, చిట్టెపు జనార్దన్ రెడ్డి, అట్ల రామిరెడ్డి.వీరి అనుచర వర్గం 20 కుటుంబాలు భూమా విఖ్యాత్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. భూమా విఖ్యాత్ రెడ్డి పార్టీ కండివా కప్పి వారిని టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల టిడిపి నాయకులు కూడాల నారాయణరెడ్డి తెదేపా నాయకులు ఎస్వీ ప్రసాద్ రెడ్డి,అనంత రామసుబ్బారెడ్డి ,లక్ష్మీనరసయ్య ,బాలిశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోడ్ కంటే ముందే పనులు చేపట్టారు

**– అభివృద్ధి పనులకు అడ్డుపడొద్దంటూ కాలనీవాసులు మొర**
**– ఓట్లకోసం కాదు అభివృద్ధి పనులకై**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామంలో చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణ పనులపై తెలుగుదేశం నాయకులు రాజకీయం చేస్తూ అడ్డపడవద్దని సర్పంచ్ జె.కె.నర్సమ్మ, కాలనీవాసులు కోరారు. ఎన్నికలకోస్ అమలులోకి రాకముందే ఫిబ్రవరి12వ తేదీన సిసిరోడ్లు పనులు మంజూరు కావడ ం జరిగిందన్నారు. ఈ నిధులు గడప-గడప కార్యక్రమంలో 20లక్షలకుపైగా నిధులు మంజూరయ్యాయ న్నారు. అయితే ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి కాలనీవాసులు సిసిరోడ్లు వేయాలని పాములు, వర్షపునీరు నిల్వ, రోడ్లన్ని బురద వంటి వంటి సమస్యలతో ఉన్నామని ఆయన దృష్టికి తీసుకెళ్ళామన్నారు. దీనితో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని ఎలాంటి రాజకీయం లేదని సర్పంచ్ నర్సమ్మ అన్నారు. అలాగే రెండునెలల క్రితం మా కాలనీలో గరుసువేసి రోడ్లు వేసే సమయంలో అడ్డుపడడం బాధాకరమని రోడ్డువే యకపోతే విషపురుగులు సంచరించే ప్రమాదం కూడా ఉంటుందని రోడ్డు పనులకు అడ్డుపడవద్దని కాలనీవాసులు సహెరాబాను, సుబానమ్మ, నర్సమ్మ, నూరాభీ తెలపడం జరిగింది. ఈ విషయంపై పంచాయితీరాజ్ ఏఈ నరసింహులను వివరణ కోరగా ఫిబ్రవరినెలలో గడప-గడపలో 20లక్షలు మంజూరు కావడంతో రోడ్డు పనులు జరుగుతున్నాయని ఆయన తెలపడం జరిగింది. సిమెంట్ రావడం ఆలస్యం కావడంతో పనులు చేపట్టక ఆలస్యమైందని, సిమెంట్ రావడంతో పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాలనీవాసులు

## చాగలమర్రి టోల్గేట్ చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాలోకి ప్రవేశించు అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లనుఏర్పాటుచేసిఅక్రమంగా నగదు, మద్యం,గంజాయి మొదలగునవి జిల్లాలోకి ప్రవేశించకుండా నిరంతరం తనిఖీలు చేయడం జరుగుతుంది నంద్యాల జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి తెలిపారు. శనివారం చాగలమర్రి టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ అక్కడ పని చేసే సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.జిల్లాలో ప్రశాంత ఎన్నికల లక్ష్యంగా పోలీస్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి



అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ అయిన చాగలమర్రి టోల్గేట్ వద్దగల చెక్‌పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు జారీ చేయడం జరిగింది.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్రమ రవాణాకు అడ్డుకునేందుకు జిల్లా సరిహద్దులలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్‌పోస్టుల లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలను ప్రలోభాలకు గురి చేయుటకు అక్రమంగా నగదు,మద్యం,బంగారం, వెండి, గంజాయి,విలువైన వస్తువులు మొదలగునవి రవాణా కాకుండా అడ్డుకట్ట వేయాలని ,అందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రఘువీరా రెడ్డి తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జేవి.సంతోష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు చాగలమర్రి ఎస్సై రమణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 15వ తారీఖున బాలకృష్ణ నందికొట్కూరు పర్యటన

**–ఈ నెల 22వ తారీఖున టీడీపీ అభ్యర్థి జయసూర్య నామినేషన్**

**నందికోట్కురు, మేజర్‌న్యూస్ :** నందికోట్కూరు శాసనసభ టీడీపీ అభ్యర్థి గిత్త జయసూర్య ఈ నెల 22వ తారీఖున నామినేషన్ వేస్తారని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి తెలియజేశారు. శనివారం అల్లూరు గ్రామం మాండ్ర శివానందరెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా నందికోట్కూరు టీడీపీ పార్టికి సంబంధించిన కండువాలు, స్టిక్కర్లు, టోపీలు, టీ-షర్టులను మాండ్ర శివానందరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నందమూరి బాలకృష్ణ నందికోట్కూరు పర్యటనను విజయవంతం చేయ్యాలని బాలకృష్ణ అభిమానులకు టీడీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బస్టాండ్ నుండి పటేల్ కూడలి వరకు ర్యాలీ అనంతరం అక్కడే పార్టీ ప్రచార నిమిత్తం బాలకృష్ణ ప్రసంగిస్తారని అన్నారు. శనివారం ఐదవ జోన్ అబ్జార్వర్ బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ రామ్ గోపాల్‌రెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్‌లతో అల్లూరు గ్రామంలో సమావేశం జరిగింది. అందులో పార్టీ ప్రచార కార్యక్రమాలకు ఒక రోడ్ మ్యాప్ తయారుచేసుకొని వారి సూచనల మేరకు ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, గిరీష్‌రెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, జమీల్, పలుచని మాహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణ అభిమాన సంఘం, నందికోట్కూరు అధ్యక్షులు తిమ్మారెడ్డి, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ పార్టీ టీ-షర్టులు, టోపీలు ఆవిష్కరించిన మాండ్రశివానందరెడ్డి

### నూతన లారీని పూజలు చేసి ప్రారంభించిన మాజీ సర్పంచ్

**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** బనగానపల్లె మండలం కైప గ్రామానికి చెందిన మొదుల్లా సత్య శేఖర్ రెడ్డి రూ. 50 లక్షల రూపాయలతో నూతన లారీని కొనుగోలు చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి.రాజారెడ్డి నూతన లారీకి పూజ చేసి ప్రారంభించారు.మాజీ సర్పంచ్ బీసీ.రాజారెడ్డి మాట్లాడుతూ,సత్యశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, సత్యశేఖర్‌రెడ్డి ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని అన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవం

**– వందలాది జ్యోతులతో అమ్మవారికి నివేదన**
**– బ్రహ్మోత్సవాలకు హాజరైన వేలాది భక్తులు**



జ్యోతి ఉత్సవాల దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** నంద్యాల జిల్లాలో ప్రముఖ శక్తిమాత క్షేత్రమైన నందవరం చౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవం కన్నులపండువగా సాగింది. ఉగాది పండుగను పురస్కరించుకుని బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన కాశీవిశాలక్షి స్వరూపిణి అయిన శ్రీ చౌడేశ్వరిదేవి బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 9 నుంచి 15వ తేదీ వరకు 7రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. మొదటిరోజు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, పంచాంగశ్రవణం, అమ్మవారి ఆలయం చుట్టు పన్నేరపుబండ్లు తిప్పుట, రెండో రోజు శ్రీ చెన్నకేశవస్వామి అక్షతారోపణమహోత్సవం, శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం, మూడోరోజు అమ్మవారి రాయబారాది మహోత్సవం, నాలుగోరోజు బ్రహ్మోత్సవాల్లో ప్రధానఘట్టమైన జ్యోతి ఉత్సవం అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం అమ్మవారికి సహస్త్రనామ కుంకుమార్చన, పసుపు కుంకుమ, పట్టువస్త్రముల అలంకరణ తదితర ప్రత్యేక పూజలు చేశారు. అర్ధరాత్రి 12గంటలకు భాస్కరయ్యాచారితో అమ్మవారికి దిష్టిచుక్క పెట్టిన అనంతరం మొదటి జ్యోతిని అధికారులు వెలిగించి జ్యోతి మహోత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు చెన్నకేశవస్వామి ఆలయంలో జ్యోతులను తయారు చేసుకుని వాటిని తలపై పెట్టు కుని అమ్మవారి ఖడ్గాలు చదువుతూ మేళతాళాలతో, చెక్క భజనలు చేస్తూ ఊరేగింపుగా చౌడేశ్వరిదేవి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అగ్నిగుండం ప్రవేశం అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి జ్యోతులను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ ఏడాది అత్యధికంగా జ్యోతులను అమ్మ వారికి సమర్పించడం విశేషం. అర్ధరాత్రి 1గంట నుంచి శనివారం ఉద యం 10గంటల వరకు అమ్మవారి జ్యోతి ఉత్సవం అత్యంత వైభవంగా సాగింది. బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి లక్షకుపైగా భక్తులు హాజరైనట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తు లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక క్యూలైన్లు, చలువ పంది ళ్లు ఏర్పాటు చేయడంతో పాటు అన్నదానం, అల్పాహార సౌకర్యం కల్పిం చారు. సాయంత్ర 4గంటలకు అమ్మవారి రథోత్సవం ఘనంగా నిర్వ హించారు. భారీ భక్తజన సందోహం మధ్య ఆలయం నుంచి గ్రామంలోకి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బనగానపల్లె సి.ఐ కుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో నందివర్గం ఎస్.ఐ తిరుపాలు, బనగానపల్లె ఎస్.ఐ రామిరెడ్డి, ప్యాపిలి ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి, అవుకు ఎస్.ఐ కిరన్ బాబులు గట్టి బం దోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే ఈ జ్యోతి మహోత్సవ కార్యక్రమా న్ని ఆలయ ఈ.వొ కామేశ్వరమ్మ పర్యవేక్షణలో ఎటువంటి ఆటంకాలు చోటుచేసుకోకుండా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలను చేపట్టారు.



జ్యోతులను తీసుకొని అగ్నిగుండంలో దిగుతున్న భక్తులు

# బుగ్గన జాగ్రత్త ..పద్ధతి మార్చుకో ..

**-మంత్రి బుగ్గనకు కోట్ల హెచ్చరిక**



కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డిని, ధర్మారం సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**డోన్ మేజర్ న్యూస్ :** ఆర్థికమంత్రి బుగ్గన పై డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ పోలీస్ అధికారులను అడ్డుపెట్టుకొని టిడిపి నాయకుల పై బుగ్గన అక్రమ కేసులు బనాయిస్తున్నాడని ఆరోపించారు.ఇప్పటికైనా బుగ్గన తన పద్ధతి మార్చుకోవాలని లేకపోతే బుగ్గనతోపాటు బుగ్గనకు సహకరించిన అధికారులు సైతం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు .శనివారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిపల్లె ,వెంకటాపురం, గుమ్మకొండ గ్రామాలలో డోంట్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కోట్ల కు ఆయా గ్రామాలలోని టిడిపి శ్రేణులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికి గజమాల లతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గన నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజల్లో ఎందుకు తిరగలేకపోతున్నారని ప్రశ్నించారు.తాము గతంలో అభివృద్ధి చేశాం కనుకనే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామని ఆయన తెలిపారు.డబ్బున్న అహంకారంతో బుగ్గన అరాచకాలకు పాల్పడుతున్నాడని ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తంచేశారు.టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లక్క సాగరం లక్ష్మిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ ,నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటనాయుని పల్లె శ్రీనివాసులు యాదవ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఈ. కేశన్న గౌడ్,శీలం భాస్కర్ నాయుడు, గుమ్మకొండ సర్పంచ్ దశరథ రామిరెడ్డి, అబ్బిరెడ్డిపల్లె గోవిందు ,టీ ఈ శ్రీనివాసులు గౌడ్, మధుసూదన్ గౌడ్ ,నారాయణ స్వామి ,వెంకటాపురం మనోహర్ రెడ్డి, రామిరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, పెద్దయ్య ,రాజశేఖర్ ,కే మహేశ్వరరెడ్డి, గోపాల్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, శివ శంకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి,కాంత్ రెడ్డి, గుమ్మకొండ హరిశంకర్ గౌడ్,చనుగొండ్ల కాశీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం టోల్గేట్ వద్ద హై టెన్షన్ వాతావరణం..!

**టోల్గేట్ తమ పరిధిలోకి వస్తుందంటూ ఫారెస్ట్ అధికారులు హడావుడి చేసిన అటవీశాఖ**
**పదుల సంఖ్యలో వాహనాలను దేవస్థానం టోల్ రుసుమును చెల్లించకుండా విడిచిపెట్టిన ఫారెస్ట్ అధికారులు..?**
**టోల్గేట్ రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవని దేవస్థానం సిబ్బందికి వార్నింగ్..?**
**ఆలయ కార్యనిర్వహణ అధికారిని సుండిపెంట ఫారెస్ట్ ఆఫీస్‌కు రమ్మని చెప్పి వెళ్లిపోయిన అటవీశాఖ అధికారులు**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా శ్రీశైల దేవస్థానం టోల్గేట్ వద్ద శనివారం సాయంత్రం అటవీశాఖ అధికారులు హై టెన్షన్ వాతావరణాన్ని సృష్టించినట్లు సమాచారం. శ్రీశైల టోల్గేట్ అటవీ శాఖ పరిధిలోకి వస్తుందంటూ దేవస్థానం టోల్ రుసుము ఎలా వసూలు చేస్తారని సిబ్బందిని అడ్డుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. అంతేకాకుండా రేపటి నుంచి ఫారెస్ట్ పరిధిలో ఉన్న స్థలాలపై దేవస్థానం పెత్తనం చెల్లదని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారని సమాచారం.సమాచారం తెలుసుకున్న దేవస్థానం సిఎస్ఓ అయ్యన్న అక్కడ చేరుకొని పరిస్థితి పై ఆరా తీసి విషయాన్ని ఈఓ పెద్దిరాజుకు తెలిపారు.కాగా ఈ విషయంపై మాట్లాడాలంటే సున్నిపెంటలోని అటవీశాఖ కార్యాలయానికి రావాలని దేవస్థానం అధికారులకు సూచించి అక్కడి నుండి అటవీశాఖ అధికారులు వెళ్లినట్లు తెలిసింది. అయితే ఈ విషయమై దేవస్థానం అధికారులు నోటీసులు ఇవ్వకుండా ఇలాచేయటంసరికాదని అటవీ శాఖ అధికారులను అడగగా రెండు నెలల క్రితమే తాము నోటీసులు ఇచ్చినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపినట్లు సమాచారం.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే ధ్యేయం

**– నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**– ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ అధికారులకు ఎస్పీ సూచనలు**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్:** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల ధ్యేయమని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పోలీసులు తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కుల, మత, వర్గాల మధ్య విద్వేషాలకు దారితీసే ప్రసంగాలు, సామాజిక మాధ్యమాల్లోని పోస్టులపై గట్టి నిఘా ఏర్పాటు చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపాలన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. అనంతరం ఆళ్ళగడ్డ పట్టణంలో జిల్లా ఎస్పీ పర్యటించి కేంద్ర బలగాలతో కవాతులో పాల్గొన్నారు. ఈసమావేశంలో ఆళ్ళగడ్డ డిఎస్పీ షర్ఫుద్దీన్, ట్రైనీ డిఎస్పీ రఘువీర్, టౌన్ సీఐ రమేశ్‌బాబు, రూరల్ సీఐ హనుమంత నాయక్, ఎస్ఐలు నగీనా, నరసింహులు పాల్గొన్నారు.




బైరెడ్డి సమక్షంలో

## వైసీపీ నుండి టీడీపీలోకి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** మండలంలోని పి.లింగాపపురం గ్రామంలో శనివారం వైసీపీ నుంచి టీడీపీ పార్టీలోకి బైరెడ్డి సమక్షంలోచేరారు.గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ సత్యానారాయణ రెడ్డి, వెంకట రమణ నాయుడు, మురళీధర్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, అంకన్న, చక్రవర్తితో పాటు 50 కుటుంబాల వైసీపీ కార్యకర్తలు టీడీపీ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చేరారు. అందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యవతిరేక విధానాలు అవలంభిస్తుండడంతో టీడీపీలో చేరినట్లు తెలిపారు. దీంతో పి.లింగాపురం గ్రామంలో వైసీపీకి భారీ షాక్ తగలనున్నట్లుంది.



## భారీ బందోబస్తు నడుమ అక్రమ కట్టడాలు కూల్చివేత



కట్టడాలను కూల్చివేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని పాతనగరం ఖండేరి ప్రాంతంలో ఐదు సెంట్ల పార్కు స్థలంలో గత కొన్నేళ్లుగా ఆ ప్రాంత వాసులు అక్రమ నిర్మాణాలను పట్టణ ప్రణాళిక అధి కారులు కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చివేశారు. అయితే గత కొన్ని రోజుల క్రితం వీరపోగు సురేష్ అనే వ్యక్తి కోర్టులో కేసు వేశారు. ఈ విధంగా కొన్నేళ్ల నుంచి అక్రమంగా నివాసం ఉంటున్నారు. గతంలో వాటిని కూల్చివేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోలేదు. గతవారం మళ్లీ కోర్టు కమిషనర్‌కు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీంతో శనివారం భారీ బందోబస్తు మధ్య అక్రమ కట్టడాల ను కూల్చివేశారు. గత 40ఏళ్లుగా కాపురం ఉంటున్నామని, మా ఇళ్లకు కరెంటు, ఇంటి నెంబర్లు ఇవ్వడంతో ఇంటి పన్నులు కూడా కడుతున్నామని బాధితులు తెలుపుతున్నారు. అయితే ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు నిషేధమని తెలిసినా వారు పట్టించుకోకపోవంతో ఓ వ్యక్తి కోర్టులో కేసు వేయడంతో కమిషనర్‌కు రెండు, మూడు దఫాలు కూల్చివేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినా పట్టిం చుకోలేదు. చివరకు గతవారం కమిషనర్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్ ఇవ్వడంతో ఇళ్లను కూల్చివేశారు.

## తక్కువ గౌరవ వేతనంతో వాలంటీర్లతో వెట్టిచాకిరీ

**– వాలంటీర్లకు రూ. 10వేలు పెంచుతాం**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:**



నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తక్కువ గౌరవ వేతనంతో వాలంటీర్ల చేత వెట్టిచాకిరీ చేయిస్తున్నదని ఈ ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తలుగా పనిచేయించేందుకు వాలంటీర్లతో వైసీపీ ప్రజాప్రతినిధులు రాజీనామా చేయించడం అన్యాయమని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం తన ఎన్నికల కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో జగన్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగి నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి లేకుండా మోసం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మెగా డిఎస్సీ ఎక్కడ అని ఆమె ప్రశ్నించారు. వాలంటీర్లతో వైసీపీ నాయకులు రాజీనామా చేయిస్తూ రాష్ట్రంలో కొత్త డ్రామాకు తెరలేపారని డిగ్రీ, పీజీ, పిహెచ్‌డిలు పూర్తిచేసి ఉద్యోగం దొరకక, చెడు అలవాట్లకు వెళ్లకుండా ఖాళీగా ఇంటి వద్ద కుటుంబానికి భారం కాకుండా రూ. 5వేలు గౌరవ వేతనంతో వాలంటీర్లు పనిచేస్తున్నారని వారిని బెదిరించిరాజీనామా చేయిస్తూ ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తలు పనిచేయించాలనుకోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలో త్వరలో టీడీపీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు కాబోతున్నారని వాలంటీర్లకు రూ. 10వేలు గౌరవ వేతనం వస్తుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రెండు రోజులుగా నంద్యాలలో క్లస్టర్ సమావేశాలు పెట్టి వాలంటీర్లు రాజీనామా చేయాలని వత్తిడి చేయడం సరికాదన్నారు. ఎవరికి వాలంటీర్లు భయపడవద్దన్నారు.